# యెహోషువ 11వ అధ్యాయము

## మేరోము నీళ్లయొద్ద ఉత్తరదిక్కుననున్న ప్రదేశమునుశపరచుకొనుట

1 హాసోరు రాజైన యాబీను జరిగినివాటినిగూర్చి విని మాదోనురాజైన యోబాబుకును షిమ్రోను రాజుకును అక్షాపురాజుకును
2 ఉత్తరదిక్కుననున్న మన్యదేశములోను కిన్నెరెతు దక్షిణదిక్కుననున్న అరాబాలోను షెఫేలాలోను పడమటనున్న దోరు మన్యములోను
ఉన్న రాజులకును 3తూర్పు పడమటి దిక్కులయందలి కనానీయులకును అమోరీయులకును హిత్తీయులకును పెరిజ్జీయులకును మన్యము
లోనున్న యెబూసీయులకును మిస్పా దేశమందలి హెర్మోను దిగువనుండు హివ్వీయులకును వర్తమానము పంపగా 4 వారు సముద్రతీర
మందలి యిసుకరేణువులంత విస్తారముగా నున్న తమ సైనికులనందరిని సమకూర్చుకొనిరి, విస్తారమైన గుఱ్ఱములతోను రథములతోను
బయలుదేరిరి. 5 ఆ రాజులందరు కూడుకొని ఇశ్రాయేలీయులతో యుద్ధము చేయుటకు మేరోము నీళ్లయొద్దకు వచ్చి దిగగా6 యెహోవా
– వారికి భయపడకుము, రేపు ఈ వేళకు ఇశ్రాయేలీయుల చేత సంహరింపబడిన వారినిగా నేను వారినందరిని అప్పగించెదను. నీవు
వారి గుఱ్ఱముల గుదికాలి నరమును తెగకోసి వారి రథములను అగ్నిచేత కాల్చుదునని యెహోషువతో సెలవిచ్చెను. 7 కాబట్టి
యెహోషువయు అతనితో కూడనున్న యోధులందరును హఠాత్తుగా మేరోము నీళ్లయొద్దకు వారిమీదికి వచ్చి వారిమీద పడగా
8 యెహోవా ఇశ్రాయేలీయులచేతికి వారిని అప్పగించెను. వీరు వారిని హతము చేసి మహాసీదోనువరకును మిశ్రేపొత్మాయిము వరకును
తూర్పువైపున మిస్పే లోయవరకును వారిని తమిరి నిశ్శేషముగా చంపిరి. 9 యెహోవా యెహోషువతో సెలవిచ్చినట్లు అతడు వారికి
చేసెను. అతడు వారి గుఱ్ఱముల గుదికాలి నరమును తెగకోసి వారి రథములను అగ్నితో కాల్చివేసెను.

**Joshua 11** ***:Divers kings overcome at the waters of Merom.*** 11:1 And it came to pass, when Jabin king of
Hazor had heard *those things,* that he sent to Jobab king of Madon, and to the king of Shimron, and to the king of Achshaph, 11:2
And to the kings that *were* on the north of the mountains, and of the plains south of Chinneroth, and in the valley, and in the
borders of Dor on the west, 11:3 *And to* the Canaanite on the east and on the west, and *to* the Amorite, and the Hittite, and the
Perizzite, and the Jebusite in the mountains, and *to* the Hivite under Hermon in the land of Mizpeh. 11:4 And they went out, they
and all their hosts with them, much people, even as the sand that *is* upon the sea shore in multitude, with horses and chariots very
many. 11:5 And when all these kings were met together, they came and pitched together at the waters of Merom, to fight against
Israel. 11:6 And the LORD said unto Joshua, Be not afraid because of them: for to morrow about this time will I deliver them up
all slain before Israel: thou shalt hough their horses, and burn their chariots with fire. 11:7 So Joshua came, and all the people of
war with him, against them by the waters of Merom suddenly; and they fell upon them. 11:8 And the LORD delivered them into
the hand of Israel, who smote them, and chased them unto great Zidon, and unto Misrephoth-maim, and unto the valley of
Mizpeh eastward; and they smote them, until they left them none remaining. 11:9 And Joshua did unto them as the LORD bade
him: he houghed their horses, and burnt their chariots with fire.

B

## హాసోరును అగ్నితో కాల్చివేయుట

10 ఆ కాలమున యెహోషువ వెనుకకు తిరిగి హాసోరును పట్టుకొని దాని రాజును కత్తివాతను హతము చేసెను. పూర్వము హాసోరు
ఆ సమస్త రాజ్యములకు ప్రధానము. 11ఇశ్రాయేలీయులు దానిలోనున్న ప్రతివానిని కత్తివాతను హతము చేసిరి. ఎవరును తప్పించుకొన
కుండ యెహోషువ వారినందరిని నిర్మూలము చేసెను. అతడు హాసోరును అగ్నితో కాల్చివేసెను. 12 యెహోషువ ఆ రాజులనందరిని ప
ాతము చేసి వారి పట్టణములను పట్టుకొని కొల్లబెట్టెను. యెహోవా సేవకుడైన మోషే ఆజ్ఞాపించినట్లు అతడు వారిని నిర్మూలము చేసెను.
13 అయితే యెహోషువ హాసోరును కాల్చివేసెనుగాని మెట్టలమీద కట్టబడియున్న పట్టణములను ఇశ్రాయేలీయులు కాల్చి వేయలేదు.
14 ఆ పట్టణముల సంబంధమైన కొల్లసొమ్మును పశువులను ఇశ్రాయేలీయులు దోచుకొనిరి. నరులలో ఒకనిని విడువకుండ అందరిని
నశింపజేయువరకు కత్తివాతను హతము చేయుచు వచ్చిరి.

***Hazor is taken and burned.*** 11:10 And Joshua at that time turned back, and took Hazor, and smote the king thereof with
the sword: for Hazor beforetime was the head of all those kingdoms. 11:11 And they smote all the souls that *were* therein with
the edge of the sword, utterly destroying *them:* there was not any left to breathe: and he burnt Hazor with fire. 11:12 And all the
cities of those kings, and all the kings of them, did Joshua take, and smote them with the edge of the sword, *and* he utterly
destroyed them, as Moses the servant of the LORD commanded. 11:13 But *as for* the cities that stood still in their strength, Israel
burned none of them, save Hazor only; *that* did Joshua burn. 11:14 And all the spoil of these cities, and the cattle, the children of
Israel took for a prey unto themselves; but every man they smote with the edge of the sword, until they had destroyed them,
neither left they any to breathe.

## ఇశ్రాయేలీయుల విజయ పరంపర

15 యెహోవా తన సేవకుడైన మోషేకు ఆజ్ఞాపించినట్లు మోషే యెహోషువకు ఆజ్ఞాపించెను, యెహోషువ ఆలాగే చేసెను.
యెహోవా మోషేకు ఆజ్ఞాపించిన వాటన్నిటిలో నొకటియు అతడు చేయక విడువలేదు. 16యెహోషువ శేయీరుకు పోవు హాలాకు కొండ
మొదలుకొని 17 లెబానోను లోయలో హెర్మోను కొండ దిగువనున్న బయల్గాదు వరకు ఆ దేశమంతటిని, అనగా మన్యమును దక్షిణ
దేశమంతటిని గోషేను దేశమంతటిని షెఫేలా ప్రదేశమును మైదానమును ఇశ్రాయేలు కొండలను వాటి లోయలను వాటి రాజుల
నందరిని పట్టుకొని వారిని కొట్టి చంపెను. 18 బహుదినములు యెహోషువ ఆ రాజులందరితో యుద్ధము చేసెను. గిబియోను నివాసు
లైన హివ్వీయులుగాక 19 ఇశ్రాయేలీయులతో సంధిచేసిన పట్టణము మరి ఏదియులేదు. ఆ పట్టణములన్నిటిని వారు యుద్ధములో
పట్టుకొనిరి. 20 వారిని నిర్మూలము చేయుడని యెహోవా మోషేకు ఆజ్ఞాపించినట్లు ఇశ్రాయేలీయులు కనికరింపక వారిని నాశము
చేయు నిమిత్తము వారు ఇశ్రాయేలీయులతో యుద్ధము చేయుటకు వచ్చునట్లు యెహోవా వారి హృదయములను కనపరచియుండెను.
21 ఆ కాలమున యెహోషువ వచ్చి మన్యదేశములోను, అనగా హెబ్రోనులోను దెబీరులోను అనాబులోను యూదా మన్యములన్నిటిలోను
ఇశ్రాయేలీయులు మన్యప్రదేశములన్నిటిలోను ఉన్న అనాకీయులను నాశనము చేసెను. యెహోషువ వారిని వారి పట్టణములను
నిర్మూలము చేసెను. 22 ఇశ్రాయేలీయుల దేశమందు అనాకీయులలో ఎవడును మిగిలియుండలేదు; గాజాలోను గాతులోను అష్డోదు
లోను మాత్రమే కొందరు మిగిలియుండిరి. 23 యెహోవా మోషేతో చెప్పినట్లు యెహోషువ దేశమంతటిని పట్టుకొనెను. యెహోషువ వారి
గోత్రముల చొప్పున ఇశ్రాయేలీయులకు స్వాస్థ్యముగా దాని నప్పగించెను. అప్పుడు యుద్ధములేకుండ దేశము సుభిక్షముగా నుండెను.

***All that country subdued, The Anakims cut off.*** 11:15 As the LORD commanded Moses his servant, so did Moses command Joshua, and so did Joshua; he left nothing undone of all that the LORD commanded Moses. 11:16 So Joshua took all that land, the hills, and all the south country, and all the land of Goshen, and the valley, and the plain, and the mountain of Israel, and the valley of the same; 11:17 *Even* from the mount Halak, that goeth up to Seir, even unto Baal-gad in the valley of Lebanon under mount Hermon: and all their kings he took, and smote them, and slew them. 11:18 Joshua made war a long time with all those kings. 11:19 There was not a city that made peace with the children of Israel, save the Hivites the inhabitants of Gibeon: all *other* they took in battle. 11:20 For it was of the LORD to harden their hearts, that they should come against Israel in battle, that he might destroy them utterly, *and* that they might have no favour, but that he might destroy them, as the LORD commanded Moses. 11:21 And at that time came Joshua, and cut off the Anakims from the mountains, from Hebron, from Debir, from Anab, and from all the mountains of Judah, and from all the mountains of Israel: Joshua destroyed them utterly with their cities. 11:22 There was none of the Anakims left in the land of the children of Israel: only in Gaza, in Gath, and in Ashdod, there remained. 11:23 So Joshua took the whole land, according to all that the LORD said unto Moses; and Joshua gave it for an inheritance unto Israel according to their divisions by their tribes. And the land rested from war.